ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 10-12.2025 సమయం: 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఈ నెల 17 నుంచి 22వ తేదీ వరకు హైదరాబాద్ శీతాకాల విడిది ఏర్పాట్లను ఉన్నతాధికారులు ఈ రోజు సమీక్షించారు. రాష్ట్రపతి పర్యటనకు అవసరమైన ఏర్పాట్లు అధికారులు చేస్తున్నారు.

2. హైదరాబాద్ లోని ఉస్మానియా విశ్వ విద్యాలయాన్ని అంతర్జాతీయ స్థాయిలో తీర్చిదిద్దాలనే సంకల్పంతో వెయ్యి కోట్ల రూపాయలు కేటాయించినట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.

3. రేపు జరగనున్న గ్రామ పంచాయతీ ఎన్నికల తొలి విడత పోలింగ్ కు అన్ని ఏర్పాట్లు పూర్తయినట్లు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణికుముదిని చెప్పారు.

4. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ విస్తరణను భారతీయ జనతా పార్టీ వ్యతిరేకిస్తోందని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామ చందర్ రావు అన్నారు.

--------------------------------

**Rashtrapati:**

రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము శీతాకాల విడిది ఏర్పాట్లను ఉన్నతాధికారులు ఈ రోజు సమీక్షించారు. హైదరాబాద్ బొల్లారంలోని రాష్ట్రపతి నిలయంలో ఈ నెల 17 నుంచి రాష్ట్రపతి విడిది చేయనున్నారు. రాష్ట్రపతి వార్షిక శీతాకాల విడిదిలో భాగంగా హైదరాబాద్ లో పలు

కార్యక్రమాల్లో పాల్గొంటారు. ఈ సందర్భంగా వివిధ పక్షాల నాయకులు  వివిధ రంగాల ప్రముఖులు, ప్రజలను  కలుసుకుంటారు. హైదరాబాద్ సమీపంలోని ఫిలిం సిటీలో జరిగే రాష్ట్రాల పబ్లిక్ సర్వీస్  కమిషన్ ల సదస్సులో రాష్ట్రపతి  పాల్గొంటారు. గచ్చిబౌలీలోని బ్రహ్మ కుమారీస్  సంస్థ కార్యక్రమంలో కూడా రాష్ట్రపతి పాల్గొంటారు. రాష్ట్రపతి శీతాకాల విడిది ఈ నెల 22 వరకు కొనసాగుతుంది.

**MSL**

---------------------------

**ఉస్మానియా – సీఎం**

హైదరాబాద్ లోని ఉస్మానియా విశ్వ విద్యాలయాన్ని అంతర్జాతీయ స్థాయిలో తీర్చిదిద్దాలనే సంకల్పంతో వెయ్యి కోట్ల రూపాయలు కేటాయించినట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ఈ రోజు మధ్యాహ్నం యూనివర్సిటీని సందర్శించిన ముఖ్యమంత్రి ఆర్ట్స్ కాలేజీ వద్ద జరిగిన కార్యక్రమంలే మాట్లాడుతూ.... తెలంగాణ ఉద్యమ సమయంలో స్వరాష్ట్ర ఆకాంక్షను బలంగా వినిపించిన గడ్డ ఉస్మానియా యూనివర్సిటీ అని గుర్తి చేశారు. ఆధిపత్యం చెలాయించాలని చూసిన ప్రతీసారి తెలంగాణలో తిరుగుబాటు జరిగిందన్నారు

**బైట్ ముఖ్యమంత్రి**

యూనివర్సిటీ ప్రతిపాదిత మాస్టర్ ప్లాన్, డిజైన్స్ పై విద్యార్థుల అభిప్రాయాలు, సూచనల కోసం ప్రత్యేక క్యూఆర్ కోడ్ ను విడుదల చేశారు. మరోవైపు యూనివర్సిటీ అభివృద్ధికి వెయ్యి కోట్ల రూపాయలు మంజూరు చేస్తూ  ఉన్నత విద్యాశాఖ ఉత్తర్వులు జారీ చేసింది.

**జీఎస్**

---------------------------------

**వీర సావర్కర్ అవార్డు**

ప్రతిష్టాత్మకమైన వీరసావర్కర్ ఇంటర్ నేషనల్ ఇంపాక్ట్ అవార్డుల ప్రధానోత్సవం న్యూఢిల్లీలోని **NDMC** కన్వెన్షన్ సెంటర్ లో జరుగుతోంది. ఫౌండేషన్ ఫర్ ఫ్యూచరిస్టిక్ సిటీస్ అధ్యక్షురాలు కరుణా గోపాల్ సహా పలువురికి ఈ ఏడాదికి గాను వీర సావర్కర్  అవార్డులను ప్రదానం

చేస్తున్నారు. రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ చేతుల మీదుగా మొత్తం 10 మంది ఈ అవార్డులను స్వీకరిస్తున్నారు.

**ఎంఎస్ఎం**

---------------------

**ట్రేడ్ లైసెన్స్ లు**

జీహెచ్ఎంసీ పరిధిలోని వ్యాపార సంస్థలు 2026 సంవత్సరానికి సంబంధించిన ట్రేడ్ లైసెన్సులను అదనపు రుసుములు లేకుండా ఈ నెల 20 లోపు పునరుద్ధరణ చేసుకోవాలని అధికారులు ఒక ప్రకటనలో కోరారు. ఈ నెల 21 నుంచి ఫిబ్రవరి 19వ తేదీ వరకు పునరుద్ధరణ చేసుకుంటే 25 శాతం జరిమానా, ఆ తర్వాత అయితే 50 శాతం జరిమానా చెల్లించాల్సి ఉంటుందని వివరించారు.

**ఎంఎస్ఎల్**

-------------------------

**కమ్యూనిటీ రేడియో కేంద్రాలు**

దేశవ్యాప్తంగా కమ్యూనిటీ రేడియో కార్యక్రమాన్ని బలోపేతం చేయడానికి ప్రభుత్వం 50 కోట్ల రూపాయలతో ప్రత్యేక పథకాన్ని అమలు చేస్తుందని కేంద్ర సమాచార ప్రసార శాఖ సహాయ మంత్రి ఎల్. మురుగన్ ఈ రోజు లోక్ సభలో చెప్పారు. గడిచిన ఐదేళ్లలో దేశవ్యాప్తంగా 212 కొత్త కమ్యూనిటీ రేడియో కేంద్రాలు స్థాపించినట్లు వాటిలో 35 కేంద్రాలు ఉత్తరప్రదేశ్ లో స్థాపించినట్లు వెల్లడించారు.

**ఎస్ఎస్డీ**

---------------------

రైళ్లు

క్రిస్మస్, నూతన సంవత్సరం సందర్భంగా ప్రయాణికుల రద్దీ నేపథ్యంలో ప్రత్యేక రైళ్లు నడిపించనున్నట్లు దక్షిణ మధ్య రైల్వే తెలిపింది. చర్లపల్లి నుంచి కాకినాడకు ఈనెల 24 నుంచి 30 వరకు బుధ, మంగళవారాల్లో ప్రత్యేక రైలు నడిపిస్తున్నట్లు వెల్లడించింది. కాకినాడ నుంచి చర్లపల్లికి ఈనెల 28 నుంచి 31 వరకు ఆది, బుధవారాల్లో మరో రైలు సర్వీసు నడిపిస్తున్నామంది.

జీఎస్

---------------------

**Mulugu**

దట్టమైన అడవులు, ఎత్తైన కొండలు, జాలువారే జలపాతాలు, ప్రాచీన సరస్సులతో పాటు ప్రపంచ ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రాలతో పర్యాటకులను ఆకర్షిస్తున్న ములుగు జిల్లా అనేక పర్యాటక ప్రాంతాలు కలిగి తెలంగాణ రాష్ట్రంలో టూరిస్ట్ హట్ గా పేరుపొందింది. ఏటూరునాగారం వన్యప్రాణి సందర్శన తొందరలోనే పర్యాటకులకు అందుబాటులోకి రానుంది. దీని కోసం జిల్లా అటవీశాఖ రెండు సఫారీ వాహనాలను సిద్ధం చేసింది. కాకతీయుల కాలంనాటి జగలంచ కోటను కూడా అందుబాటులోకి తేనున్నారు. పర్యాటకులు బస చేసేందుకు తాడ్వాయి హట్స్ ను అందుబాటులోకి తెచ్చేందుకు సిద్ధమవుతున్నారు. ఈ సందర్భంగా జిల్లా అటవీశాఖ అధికారి రాహుల్ కిషన్ జాదవ్ ఆకాశవాణితో మాట్లాడుతూ...

**బైట్ రాహుల్ కిషన్ జాదవ్**

**పీటీసీ - ములుగు**

-------------------------

**ఎన్నికల పోలింగ్**

రేపు జరగనున్న గ్రామ పంచాయతీ ఎన్నికల మొదటి విడత పోలింగ్ ఉదయం 7 నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లూ పూర్తయినట్లు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని చెప్పారు. హైదరాబాద్ లో విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ, మాధ్యహ్నం రెండు గంటలకు ఓట్ల లెక్కింపు చేబడతారని అన్నారు. ఉప

సర్పంచ్ ని ఎన్నుకునే ప్రక్రియ కూడా పూర్తి చేస్తారని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. 56 లక్షల మంది పైగా ఓటర్లు రేపు జరిగే తొలిదశ పంచాయితీ ఎన్నికల్లో తమ ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. తొలిదశలో 4 వేల 236 పంచాయితీల్లో 37 వేల 440 వార్డు ప్రతినిధుల్ని రేపటి ఎన్నికల్లో ఎన్నుకోనున్నారు.

**ఎంఎస్ఎల్**

--------------------------

**రామ చందర్ రావు**

గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ విస్తరణను భారతీయ జనతా పార్టీ వ్యతిరేకిస్తోందని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామ చందర్ రావు అన్నారు. ఈ విస్తరణ వెనుక ప్రజా ప్రయోజనం ఏమి లేదని పేర్కొన్నారు. ఈ రోజు పార్టీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ... 69 లక్షల ఓటర్లు ఉన్న జీహెచ్ఎంసీని అకస్మాత్తుగా కోటి 69 లక్షల జనాభా స్థాయికి తీసుకువచ్చి, హైదరాబాద్‌ను దేశంలోనే అతిపెద్ద నగరంగా మార్చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటిస్తోందని, అయితే ఇప్పటికే జీహెచ్ఎంసీలోని అనేక వార్డుల్లో మౌలిక వసతులు సరిగ్గాలేవని, ఉన్న సమస్యలు పరిష్కరించకుండా విస్తరణ పేరిట మరిన్ని ప్రాంతాలను చేర్చడం అన్యాయం అన్నారు.

**జీఎస్**

-------------------------------

**మహబూబాబాద్ జిల్లా**

చట్టాలను ఉల్లంఘిస్తే శిక్షలు అనుభవించాల్సి వస్తుందని మహబూబాబాద్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి మహ్మద్ అబ్దుల్ రఫీ అన్నారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో తలపెట్టిన వందరోజుల "బాల్ వివాహ్ ముక్త్ భారత్" క్యాంపెయిన్ ను న్యాయమూర్తి ఈరోజు స్థానిక అంబేద్కర్ సెంటర్లో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాల్యవివాహాలను అరికట్టటానికి స్వచ్ఛంద సంస్థలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. బాల్య

వివాహాలకు వ్యతిరేకంగా సంతకాల ఉద్యమాన్ని, న్యాయ సేవా సంస్థ ఏర్పాటు చేసిన సెల్ఫీ పాయింట్ ను ప్రారంభించారు.

**పీటీసీ - మహబూబాబాద్**

---------------------------

**మానవ హక్కుల దినోతవం**

ప్రజల హక్కులను కాపాడడంలో పోలీసుల పాత్ర కీలకమని రాష్ట్ర పోలీస్ కంప్లైంట్స్ అథారిటీ మెంబర్, సమాచార హక్కు రాష్ట్ర మాజీ కమీషనర్ డాక్టర్ వర్రె వెంకటేశ్వర్లు అన్నారు. మానవ హక్కుల దినోతవం సందర్భంగా నల్లగొండ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో జరిగిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు హక్కులు, వాటి పరిరక్షణ గురించి వివరించారు.

**పీటీసీ – నల్గొండ**

----------------------------

**మానవ హక్కుల దినోత్సవం**

మహిళలపై వివక్ష చూపించవద్దని రాజన్న సిరిసిల్ల జిల్లా మహిళా శిశు సంక్షేమ, వయోవృద్ధులు, దివ్యాంగుల శాఖ అధికారి లక్ష్మిరాజం సూచించారు. అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా సిరిసిల్లలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ...........

**బైట్ - లక్ష్మీ రాజం జిల్లా మహిళా శిశు సంక్షేమ, దివ్యాంగుల శాఖ అధికారి**

**పీటీసీ – రాజన్న సిరిసిల్ల**

--------------------------

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:**

భద్రాద్రి కొత్తగూడె జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఈ రోజు భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠతో కలిసి చర్ల మండలంలో పర్యటించారు. చర్ల ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి.. రోగులకు అందుతున్న ఆరోగ్య సేవలను పరిశీలించారు. అనంతరం ఆర్.కొత్తగూడెంలోని శ్రీ ముత్యాలమ్మ

జాయింట్ లయబిలిటీ యూనిట్‌ను సందర్శించి మహిళలు తయారు చేస్తున్న ఇప్పపువ్వు లడ్డు, బర్ఫీ, చాక్లెట్, టీ పొడి, నల్లేరు పచ్చడి తదితర ఉత్పత్తులను పరిశీలించారు.

**PTC-B.KGM**

-------------------------------

**నగదు**

రాజన్న సిరిసిల్ల జిల్లా  గంభీరావుపేటలోని ఓ చెక్ పోస్ట్ వద్ద 3 లక్షల రూపాయల నగదును పట్టుకున్నట్లు పోలీసులు తెలిపారు. గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో నిన్న సాయంత్రం వాహనాలు తనిఖీ చేస్తుండగా  సిరిసిల్ల నుంచి కామారెడ్డి వైపు వెళుతున్న కారులో దొరికిన నగదును సీజ్ చేశామన్నారు.

**పీటీసీ - సిరిసిల్ల**

------------------------------

**యునెస్కో -దీపావళి**

దేశంలో జరుపుకునే ప్రముఖ, సాంస్కృతిక, ఆధ్యాత్మిక పండుగలలో ఒకటైన దీపావళిని యునైటెడ్ నేషన్స్ ఎడ్యుకేషనల్, సైంటిఫిక్ అండ్ కల్చరల్ ఆర్గనైజేషన్ – యునెస్కో అమూర్త సాంస్కృతిక వారసత్వ జాబితాలో అధికారికంగా చేర్చింది. న్యూఢిల్లీలోని ఎర్రకోట వద్ద జరుగుతున్న యునెస్కో అంతర్ ప్రభుత్వ కమిటీ 20వ సమావేశంలో ఈ ప్రకటన వెలువడింది.

**ఎస్ఎస్డీ**

--------------------------------